# ఎంపీపై దాడి.. బీఆర్ఎస్ నేతల ఆగ్రహం


చేగుంటలో గాంధీ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడికి నిరసనగా నార్సింగి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ

- చేగుంట, నార్సింగి మండలాల్లో ధర్నాలు, ర్యాలీలు
- స్వచ్ఛందంగా దుకాణాలు, వ్యాపార సంస్థలు బంద్

చేగుంట, అక్టోబర్ 30: దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నానికి నిరసనగా చేగుంట, నార్సింగి మండలాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు ధర్నాలు, ర్యాలీలు నిర్వహించారు. గాంధీ చౌరసా నిరసన తెలిపి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. నార్సింగి మండల కేంద్రంలో బీజేపీ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మంచిక్ల శ్రీనివాస్, నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనక్ ప్రవీణ్‌కుమార్, ఇబ్రహీంపూర్ సొసైటీ వైస్ చైర్మన్ పట్నం తానీషా, వడ్డేపల్లి నర్సింహులు, అంజిరెడ్డి, లోకేశ్‌రెడ్డి, అలీ, తీగుల్ల శ్రీనివాస్, నరేశ్, బక్కి రమేశ్, గణేశ్, గాండ్ల నందం, ఎర్ర యాదగిరి, నదీం, సోమ సత్యనారాయణ, లక్ష్మణ్, అన్నం రవి, భాగ్యరాజ్, సంద్రుగు రవి ఉన్నారు. నార్సింగిలో నిర్వహించిన నిరసనలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైలరాం బాబు, అంచనూరి రాజేశ్, శంకర్ గౌడ్, ఎంపీపీ చిందం సబిత, జడ్పీటీసీ కృష్ణారెడ్డి ఉన్నారు.



రామాయంపేట బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్న ఓబీసీ సెల్ మండల కార్యదర్శి భరత్ కుమార్

## మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..

**రామాయంపేటలో బీఆర్ఎస్‌లో బీజేపీ ఓబీసీ సెల్ మండల కార్యదర్శి చేరిక**

రామాయంపేట, అక్టోబర్ 30 : ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే కాబోయే సీఎం కేసీఆరేనని రామాయంపేట పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు గజవాడ నాగరాజు అన్నారు. సోమవారం రామాయంపేట పట్టణంలోని బీఆర్ఎస్ క్యాంపు ఆఫీస్‌లో రామాయంపేట బీజేపీ మండల ఓబీసీ సెల్ కార్యదర్శి నక్క భరత్ కుమార్ చైర్మన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఆయనకు పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు గజవాడ నాగరాజులు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, కౌన్సిలర్ చిలుక గంగాధర్, యువజన నాయకుడు కర్రె రమేశ్, సిద్ధరాములు, గావు పరమేశ్, కొండల్‌రెడ్డి, సరాఫ్ శ్యాంసుందర్ తదితరులు ఉన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్

**ఓటు వేసిన విద్యార్థులు, టీచర్లు**


రామాయంపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న టీచర్లు

రామాయంపేట, అక్టోబర్ 30 : రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో టీచర్లు మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓటు వేయడం, వరుస క్రమంలో నిలబడటం తదితర కార్యక్రమాలను ఉపాధ్యాయులు విద్యార్థులతో చేయించారు. హెచ్‌ఎం. ఆశయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు మాక్ పోలింగ్ ద్వారా తమ ఓటు హక్కును ఎలా ఉపయోగించుకోవాలో తెలియజేశారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు విషయంలో జాగ్రత్తగా ఉండాలి

మెదక్ అర్బన్, అక్టోబర్ 30 : మాదిగల మద్దతు తీసుకొని గెలిచి మాదిగల భవనం కట్టిస్తానని చెప్పి మైనంపల్లి హనుమంతరావు మోసం చేశాడని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితీ జిల్లా కమిటీ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మళ్లీ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలు సమీపిస్తున్నందున మాదిగలు, విద్యార్థి, ఉద్యోగులు అందరూ కూడా మళ్లీ మోసపోకుండా ఓటు విషయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## విద్యార్థులకు అల్పాహారం పంపిణీ


ప్రాథమిక పాఠశాలలో అల్పాహారం తీసుకుంటున్న విద్యార్థులు

నిజాంపేట, అక్టోబర్ 30 : ప్రభుత్వ ఆదేశాల మేరకు నిజాంపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బంది అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం ప్రభాకర్ మాట్లాడుతూ మెనూ ప్రకారం పాఠశాల విద్యార్థులకు ఉదయాన్నే అల్పాహారాన్ని అందజేశామన్నారు. విద్యార్థులు అల్పాహారం తీసుకోవడం వల్ల తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి అంశాన్ని శ్రద్ధగా వింటారని, చదువుపై ఆసక్తిని పెంచుకుంటారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ బక్కొల్ల బాగులు, దాత మహేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఓటుహక్కును వినియోగించుకోవాలి


ఓటుహక్కుపై యువకులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

రామాయంపేట, అక్టోబర్ 30 : ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కార్యదర్శి సరిత పేర్కొన్నారు. సోమవారం రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఓటు హక్కుపై ప్రజలు, యువతకు అవగాహన కల్పించారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నూతనంగా ఓటు హక్కును నమోదు చేసుకున్న వారంతా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో తేజస్విని, సీఏ అనిత ఉన్నారు.

## గొర్రెలు, మేకలకు టీకాలు వేయించాలి


ఖాజీపల్లిలో జీవాలకు టీకాలు వేస్తున్న వైద్యులు

మెదక్ రూరల్, అక్టోబర్ 30 : గొర్రెలు, మేకలకు వ్యాపిస్తున్న ముసర వ్యాధి నుంచి కాపాడేందుకు ఉచితంగా పీపీఆర్ వ్యాక్సిన్లు ప్రభుత్వం అందజేస్తున్నదని వెటర్నరీ అసిస్టెంట్ బానుచందర్ అన్నారు మంగళవారం మెదక్ మండలంలోని ఖాజీపల్లి, పాశాపూర్‌లో గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించి వైద్యం చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ యాదయ్య రైతులు సిబ్బంది ఉన్నారు.

## జాతీయ స్థాయికి సాఫ్ట్‌బాల్ అకాడమీకి అరవింద్ ఎంపిక


అరవింద్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నర్సాపూర్, అక్టోబర్3 0 : నర్సాపూర్ పట్టణంలోని గిరిజన గురుకుల కళాశాల విద్యార్థి 45వ సీనియర్ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌నకు అకాడమీ విద్యార్థి అరవింద్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 4 నుంచి 8వ తేదీ వరకు జమ్మూకశ్మీర్ (బక్షి స్టేడియం)లో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్‌కు అరవింద్ ఎంపికయ్యాడని వెల్లడించారు. ప్రిన్సిపాల్ భిక్షమయ్య, వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి, ఉపాధ్యాయులు వెంకటయ్య, సురేంద్ర, కోచ్ షానవాజ్, పీడీ సుజాత, రాజు అభినందించారు.


నిజాంపేట : నందగోకుల్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీవో ఆఫీస్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.పండిత్


కొల్చారం : వసురాం తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్రంభిస్తున్న మండల ప్రత్యేకాధికారి నాగరాజు

## దళారులను ఆశ్రయించొద్దు

రామాయంపేట/నిజాంపేట/చిన్నశంకరంపేట/ వెల్దుర్తి, అక్టోబర్ 30 : రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దనే ఉద్దేశంతోనే ప్రభుత్వం రైతుల కోసం ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని రామాయంపేట మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు, సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్ట్రార్ పండిత్, రామాయంపేట ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. సోమవారం రామాయంపేట మండలం పర్వతాపూర్, శివ్వాయపల్లి, ఆర్.వెంకటాపూర్, రాయిలాపూర్, కోనాపూర్, గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అక్కన్నపేటలో సీసీ వెంకటరాజం, కార్యదర్శి సరిత ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నిజాంపేట మండలంలో నార్లపూర్, తిప్పనగుల్ల, బచ్చురాజ్‌పల్లి, నస్కల్, నందగోకుల్, నగరం, రాంపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కొల్చారం మండల పరిధిలోని వసురాం తండా, వెంకటాపూర్‌లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. చిన్నశంకరంపేట మండలపరిధిలోని గవ్వలపల్లి, అంబాజిపేట, జంగరాయి, కొర్విపల్లి, చందాపూర్ గ్రామాల్లో, సీఈవోలు బాలకిష్టయ్య, కృష్ణ, వెల్దుర్తి శేరీల గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏపీఎం శంకరయ్య, ఈవో బలరాంరెడ్డి ప్రారంభించారు.